
# నా మాటే నెగ్గింది

## స్వామి చిత్రానంద



"లక్ష్మీ! లక్ష్మీ!" తలుపు తట్టాను

జవాబులేదు మళ్ళీ పిలిచాను అసలు చలనమేలేదు నిద్రపోతోందనుకుంటాను నిద్రపోకేంజేస్తుంది? ఎంతసేపని మేలుకొంటుంది? అడ్డగాడిదలాగా వూరంతాతిరిగి అర్ధరాత్రివేళ యింటికొచ్చే మొగుడికి అది గనక తలుపుతీస్తోంది మరో ఆడదయితే అరుగే శరణ్యం తిరిగి మరింత గట్టిగా పెలుస్తూ, గొళ్ళెంకూడా చప్పుడు చేశాను ఈసారి "ఊ" అని మాత్రం అంది అంతే—నెమ్మదిగా శుషుప్తావస్థ నుండి, జాగ్రదవస్థకు వచ్చేస్తుంది కదా అని మళ్ళీ ఏం గొడవ చెయ్యలేదు

మరి కాసేపటికి తలుపుతీసి, తిరిగివెళ్ళి తన పక్కమీద పడుకుంది రోజులాగే నేనుమాత్రం నెమ్మదిగా బట్టలుమార్చుకుని బాత్‌రూంలోకి వెళ్ళి, స్నానంచేసి వచ్చి, తల దువ్వుకుంటూ అన్నం పెట్టమన్నాను

"కూర, నెయ్యి, చారు, మజ్జిగ, అన్నం అన్నీ కంచం దగ్గరే మూతపెట్టా జాగ్రత్తగా మూత తీసుకుని, తినేసి రండి" అంది


"కాదు, నువ్వే పెట్టాలి—భోజ్యేషు మాతా!" అన్నారు

"శయనేషురంభా" అనికూడా అన్నారు

"చప్పున తినిరండి"

"సరే" అని సనుక్కుంటూ వంటింట్లోకి వెళ్ళాను అన్నం తింటుంటేనే, మొదలెట్టింది కాళ్ళు నెప్పులంటూ, పీక్కుతినేస్తున్నాయంటూ వెంటనే రమ్మని హుకుం జారీచేసింది కూడా గబగబా నాలుగు మెతుకులు నాలిక్కి రాసుకుని హాజరయ్యాను

జ్యోతి కథకార్టూన్ నామాటే నెగ్గింది




"ఏవిటి లక్ష్మీ! ఏవిటసలు సంగతి?"

"సంగతేవిటి! నా మొహం—కాళ్ళు ఽక్కుతినేస్తుంటే—"

"సాయంత్రం అలా ఎక్కడేనా తిరి గొచ్చావా?"

"అబ్బే! అలా కూరలకోసం వెళ్ళా ఽంతే ఏమిటో ఇవాళ విపరీతంగా పీకే స్తున్నాయండి"

"ఆ మనకేదో రోగం రోజూ రాత్రికి గావాలిగా-రివాజు ప్రకారం ఈవేళ ట్రిప్పు ఽహుశా ఈ నెప్పులకి వచ్చివుంటుంది"

"పోదురూ-మీ వేళాకోళం మీరూను వేళాపాళాలేదు"

"నిన్న తలనొప్పి వచ్చిందా? మొన్న కళ్ళుతిరిగాయా? అటుమొన్న కడుపులో పోటా?"

"భస్తుంటే సంధ్యమంత్రమట! మీరెళ్లి పడుకోండి నన్ను చంపక!"

"నే మాట్లాడక పడుకుంటే, నిన్ను చూసే దిక్కు?"

"ఇప్పుడు మహా చూసేస్తున్నట్టు?"

"అదేంమాట? ఏం కావాలో చెప్పు—రెక్కలు కట్టుకు, అమాంతం చేసేస్తానో లేదో!"


"అయితే అవతలవాటా వాళ్ళింటికెళ్ళి కాస్త పంచదార అడిగితెండి, పానకం చేసుకుని తాగితే, వేడినయితే తగ్గుతుంది"

"వాళ్ళంతా నిద్రపోతూంటే, యిప్పు దేవిటి? రేపు చూద్దాం—"

"రేపుకూడా రావాలనా మీ కోరిక? వెళ్ళితెద్దురూ? చంపక, ప్రతీదానికియింతే కాదనకుండా చెయ్యరు కదమ్మ యెదీను? బ్రాహ్మడూ పెళ్ళాం సామెత"

"జందెం అంటే తీసేశాంగాని—అసలు మనం బ్రాహ్మలమేగా?"

"ఏవిటమ్మా-లక్ష్మి?" అంది పక్క-




వాటాలో ఆవిడ.

"ఏం లేదండి. కాళ్ళు పీక్కుపోతు న్నాయి వేడిచేసి. మిమ్మల్ని కాస్త పంచ దార అడిగి తెమ్మంటే. రేపు అడుగు తానంటున్నారు."

"దీనికేం భాగ్యం అమ్మా? ఇంద తీసి కెళ్ళండి" అని ఇచ్చింది.

"నీళ్ళ గ్లాసునిండా పోశారు సుమండీ సగానికి చాలు" అని డైరెక్షన్.

పానకం చేసి యిచ్చాను. తాగింది. కాని, ఏం తగ్గలేదు. బాధ మాత్రం బాధ లాగే వుంది. బాధ పైకి వినబడుతోంది కూడా.

"ఇది వేడివల్ల కానేకాదండి." అని మా ఆవిడ తీర్మానం చేసేసింది.

"మరి, జబ్బువల్లా? ఆవకాయ అన్నం తింటే—?"

"నజ్జూలేదు-గిజ్జూలేదు.ఇది...ఇది,..."

"ఇది?"

కాస్సేపు ఆలోచించింది.

"ఇది దిష్టిదోషమేనండి. సాయంత్రం దాసీదానితో వెళ్తుంటే. వాళ్ళ సుంద రమ్మగారు చూసి—

"ఎక్కడికమ్మ నడిచివెళ్తున్నావు? ఆయనలేరూ-కూడా దాసీదాన్ని తీసుకు వెళ్తున్నారు?" అంది ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఆవిడదృష్టి కాళ్ళమీదే పడింది. అందుకే కాళ్లు యింతగా పీకేస్తున్నాయి. కాస్తంత ఆ నారింజ చెట్టు దగ్గిరకెళ్ళి మూడు రాళ్ళుతెచ్చి. దిష్టితీసి. నీళ్ళ బకెట్‌లో వెయ్యండి. అవి కరిగేసరికి. తగ్గిపోతుంది ఉ-వెళ్ళండి."

"దిష్టీలేదు-గిష్టీలేదు. నన్ను రోజుకి తొంభై మంది చూస్తారు. తొమ్మిది వందల

ప్రశ్నలు వేస్తారు. నాకు తగడ్డేం దిష్టి?"

"ఇది నా ఖర్మ సరా! వెళ్ళండి. నా మాట నమ్మండి. దిష్టితీస్తే, చేత్తో తీసినట్టు తగ్గిపోతుంది. వెళ్ళండి."

"మంత్రాలకు చింత కాయలు రాల్తాయా?"

"రాల్తాయి-వెళ్ళరూ___"

ఇహ తప్పదురా అని మూడు బెడ్డలు తెచ్చాను.

"మరి, నాకు దిష్టిమంత్రం రాదే?"

"మరేం ఫర్వాలేదు. మీకు పరిషం పట్టడమే రాదాయె-యిదెలా వస్తుంది? మూడుసార్లు మోకాళ్ళ దగ్గర్నించి, పాదాలదాకా తిప్పి, నాలుగోసారి తల నుంచి, పాదాలదాకా తిప్పి, బకెట్లో వెయ్యండి-అదే తగ్గిపోతుంది."

"సరే" అని అలా నాలుగుసార్లు తిప్పి, బెడ్డలు తీసుకెళ్ళి, లోపలపడేసి, వచ్చి గడియారంకేసి చూస్తున్నా-ఎంతసేపటికి తగ్గుతుందా అని-ఎంతసేపయినా బాధ మాత్రం తగ్గలేదు.

"ఎలావుంది?" అని అడిగాను.

"అప్పుడేనా? కాస్సేపు ఆగండి, అదే తగ్గుతుంది."

కాస్సేపు అయింతర్వాత కూడా అలాగేవుంది.

"కాస్త కాళ్ళుపట్టండి___చప్పున తగ్గిపోతుంది" అని కోరింది.

మూడోవాళ్ళు ఎవరూ చూడ్డంలేదనీ, రాత్రికదా అనీ, అందులోనూ మన సొంత పెళ్ళాంకదా అనీ కాళ్ళు పట్టాను పదినిమిషాలు.

"ఎలావుంది ఇప్పుడు?" అని అడిగాను.

"మరి కాస్సేపుపట్టండి-తగ్గిపోతుంది."

మరి కాస్సేపయిన తర్వాత___

"చాల్లెండి-పడుకోండి. అదే తగ్గిపోతుంది."

"అదేంమాట? నీకు పూర్తిగా తగ్గేదాకా, మనకి నిద్రపట్టదు" అని ఇంకా పట్టుతూనేవున్నా.

"తగ్గిందిలెండి. పోయి పడుకోండి" అని లోపలకు వెళ్ళింది.

"చూశారా! నే చెప్పలేదూ? రాళ్ళన్నీ కరిగిపోయాయి. నెప్పి కూడా తగ్గిపోయింది."

"ఆ ...మంత్రాలకు చింతకాయలు రాలేయా?" అని నేను లోపల దాచిన మూడు మట్టి బెడ్డలు తీసి చూపించాను.

శ్రీమతి నిర్ఘాంతపోయింది. తల వంచుకుంది సిగ్గుతో.

"ఛీ! మీరెప్పుడూ ఇంతే" అంటూ తనేదో అపజయం పొందినట్టు భారంతో వెళ్ళి, మంచంమీద పడుకుంది.

నేను మాత్రం విజయం సాధించిన వీరుడిలా___

"నామాటే నెగ్గింది" అంటూ శ్రీమతి దగ్గరకు వెళ్ళాను. □□

